

వివరాలు మెయిన్‌లో

కరువు నివారణ చర్యలు చేపట్టాలని... 10న సిపిఐ ధర్నా

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 08 నవంబరు , 2026 | పేజీలు : 7



కాల్చొద్దు.. కలియదున్నండి

మడిలో మంటలు..
నేలతల్లికి ఉరితాళ్లు
బూడిదవుతున్న పోషకాలు..
కరుగుతున్న దిగుబడులు
శాస్త్రవేత్తలు,అధికారులు మొత్తుకుంటున్నా..మారని అన్నదాతల తీరు

ప్రజాపక్షం/నకిరేకల్ :వరి కోతలు పూర్తయ్యాయంటే చాలు..గ్రామీణ ప్రాంతాల్లో పచ్చని పొలాలన్నీ దట్టమైన పొగలు,ధగధగ మండే మంటలతో అగ్నిగుండాలుగా మారుతున్నాయి.కొయ్యకాళ్లను తొలగించుకునేందుకు రైతులు ఎంచుకుంటున్న ఈ ఠగులబెట్టే' సులువైన మార్గం.. పర్యావరణానికి,నేల సారాకి అంతులేని శాపంగా మారింది. భూమిలోని జీవరాశులను సజీవ దహనం చేస్తూ, గాలిలో విషవాయువులను నింపుతున్న ఈ పెడధోరణి వల్ల అన్నదాత తన చేతులతోనే తన పంటభూమికి ఉరి వేసుకుంటున్నాడనే చేదు నిజాన్ని గ్రహించలేకపోతున్నారు.

యంత్రాలొచ్చాయి.. సమస్య తెచ్చాయి

గతంలో కొడవళ్లతో వరిని మొదళ్ల వరకు కోసేవారు. ప్రస్తుతం హార్వెస్టర్లు, యంత్రాలు అందుబాటులోకి రావడంతో వేగంగా కోతలు జరుగుతున్నప్పటికీ.. యంత్రాల నిర్లక్ష్యం వల్ల వరి కొయ్యలు ఏకంగా 10 నుంచి 12 అంగుళాల (25 నుంచి 30 సెంటీమీట) ఎత్తులో మిగిలిపోతున్నాయి. గడ్డి కూడా సరిగ్గా తరగకుండా అలాగే వ్యర్థంగా పడిపోతోంది.ఈ సమస్యను నివారించడానికి హార్వెస్టర్ల వ్యాపారులు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ కింది వరకు కోసేలా చర్యలు తీసుకోవాలి.అదేవిధంగా,రైతులు కూడా కేవలం యంత్రాలపైనే ఆధారపడకుండా.. తాము స్వయంగా దగ్గరుండి కింది వరకు కట్ చేయించుకోవడం ఎంతో ముఖ్యం.పొలంలో మిగిలిన ఆ కొయ్యకాళ్లను తొలగించుకునే క్రమంలో కొందరు రైతులు తేలికైన మార్గంగా తగులబెట్టడాన్ని ఎంచుకుంటున్నారు.ఇది కాస్తా వాయు కాలుష్యానికి దారితీస్తుండటంతో పాటు,గాలి తీవ్రతకు మంటలు అదుపులోకి రాక పెద్ద ఎత్తున అగ్నిప్రమాదాలు కూడా జరుగుతున్నాయి.

కాల్చేస్తే.. నేల నిర్జీవమే

వరి కోతలు పూర్తయిన పొలాల్లో మిగిలిన కొయ్యలను కాల్చడం వల్ల భూమిలోని సేంద్రియ పదార్థంతో పాటు నత్రజని,భాస్వరం,పొటాషియం వంటి ప్రధాన పోషకాలు నశిస్తాయి. జింక్, సల్ఫర్, ఐరన్ వంటి సూక్ష్మపోషకాల స్థాయిలూ తగ్గుతాయి. వానపాములు, ప్రయోజనకర సూక్ష్మజీవులు చనిపోయి నేల సారవంతత దెబ్బతింటుంది.కార్బన్ డయాక్సైడ్, నైట్రస్ ఆక్సైడ్ వంటి వాయువులు విడుదలై వాయు కాలుష్యం పెరుగుతుంది. పొగతో దగ్గు, కళ్ల మంట, శ్వాస సంబంధ సమస్యలు,ఊపిరితిత్తుల వ్యాధుల ముప్పు పొంచి ఉంది.దృశ్యమానత తగ్గి రహదారులపై వాహన ప్రమాదాలకూ అవకాశం ఉంది. మంటలు అదుపు తప్పితే సమీప పంటలకు నష్టం వాటిల్లుతుంది. నేల గట్టిపడి నీటి నిల్వ సామర్థం తగ్గడంతో దిగుబడులపైనా ప్రతికూల ప్రభావం పడుతుంది.

కలియదున్నితే.. సేంద్రియ బలం

వరి కొయ్యలను కాల్చకుండా పొలంలోనే కలియదున్నాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు సూచిస్తున్నారు.కోతలు పూర్తయిన వెంటనే యంత్రాల సాయంతో అవశేషాలను చిన్న ముక్కలుగా చేసి, ట్రాక్టర్ రోటవేటర్‌తో 20 నుంచి 25 రోజుల వ్యవధిలో రెండుసార్లు దమ్ము చేయాలి. నేలలోని తేమతో అవి కుళ్లి సేంద్రియ కర్బనంగా మారతాయి.తద్వారా నత్రజని, భాస్వరం, పొటాషియం తదితర పోషకాలు తిరిగి భూమికి చేరతాయి.వేసవిలో నేలలో తేమ నిలిచి, పగుళ్లు తగ్గుతాయి.వర్షపు నీరు భూమిలోకి ఇంకేందుకు వీలవుతుంది.వానాకాలంలో దమ్ము చేసేటప్పుడు ఎకరాకు 50 కిలోల సూపర్ ఫాస్ఫేట్ వేయడం వల్ల అవశేషాలు త్వరగా కుళ్లేందుకు దోహదపడుతుంది.ప్రత్యామ్నాయంగా పంట వ్యర్థాలతో కంపోస్టు ఎరువును తయారు చేసుకోవచ్చు.

కొయ్యలను కాలుస్తే భూసారానికి ముప్పు : మహమ్మద్ జానిమియా, మండల వ్యవసాయఅధికారి



'వరికొయ్యలను తగలబెట్టడం వల్ల భూసారం, పర్యావరణం దెబ్బతింటాయి.కంబైన్ హార్వెస్టర్‌తో కోత సమయంలో నేల నుంచి సుమారు 10 సెంటీమీటర్ల (4 అంగుళా) ఎత్తులో కోయాలని,కోత ఎత్తు మరీ ఎక్కువగా లేకుండా చూడాలని మండల వ్యవసాయఅధికారి మహమ్మద్ జానిమియా నేల అసమానంగా ఉన్నప్పుడు బ్లేడ్ భూమికి తగలకుండా జాగ్రత్త పడాలన్నారు. అవశేషాలను చిన్న ముక్కలుగా చేసి రోటవేటర్‌తో కలియదున్నడం ద్వారా సేంద్రియ పదార్థంగా మార్చుకోవచ్చు. రైతులు శా)య పద్ధతులు పాటించి భూమి సారవంతతను కాపాడుకోవాలి.

దీపావళి ప్రతి ఇంట్లో చీకటిని పారద్రోలి వెలుగులు నింపాలి
శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. చీకటిని పారద్రోలి వెలుగులను నింపే దీపావళి పండుగ మన సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకని, చెడుపై మంచి,అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితంలో సరికొత్త వెలుగులను నింపాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలతో గ్రామాలు కళకళలాడాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు వివరించారు.

లక్ష్మీదేవి కటాక్షంతో ప్రతి కుటుంబం వృద్ధి చెందాలి
మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : దీపావళి పండుగను పురస్కరించుకుని ప్రజలందరికీ రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.అందరి ఇళ్లలో చీకట్లు తొలగి సుఖసంతోషాలు,విజయాలు వెల్లివిరియాలని,లక్ష్మీదేవి కటాక్షంతో ప్రతి కుటుంబం వృద్ధి చెందాలని ఆకాంక్షించారు.చిన్నారులు టపాసులు కాల్చేటప్పుడు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పెద్దల సమక్షంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, సురక్షితంగా,పర్యావరణ హితంగా(గ్రీన్ క్రాకర్స్‌తో) ఈదీపావళి వేడుకను జరుపుకోవాలని సూచించారు.

ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు : జగదీశ్‌రెడ్డి



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి అని దీపాల కాంతులవలె తెలంగాణలోని ప్రతి ఇంటా వెలుగులతో నిండాలని ఆకాంక్షిస్తూ దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరికి మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. నరకాసుర వదతో దీపావళి పండుగ జరిగినట్లు మన తెలంగాణలోనూ చీకట్లు తొలగి మళ్లీ అభివృద్ధితో వెల్లివిరియాలన్నారు.

ప్రశాంత వాతావరణంలో పండుగలు : ఎస్‌పి

దీపావళి పండుగ సందర్భంగా సూర్యాపేట జిల్లా ప్రజలందరికి జిల్లా పోలీస్ శాఖ తరపున జిల్లా ఎస్‌పి నరసింహ శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. బాణాసంచా కాల్చే సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలిః కొప్పుల

ప్రతి దీపావళి ప్రజల జీవితాల్లో వెలుగులు తీసుకురావాలని సూర్యాపేట ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ప్రతి దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపి సకల సౌభాగ్యాలను ప్రజలందరికి కల్పించాలని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఆకాంక్షించారు.



రైతు బహిరంగ సభలను జయప్రదం చేయాలి

ప్రజాపక్షం/చిట్యాలఃు నల్లగొండ జిల్లా కేంద్రంలో అఖిల భారత కిసాన్ సభ 36వ మహాసభల సందర్భంగా ఈ నెల 15న నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే రైతు బహిరంగ సభను అన్ని వర్గా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి విజప్తి చేశారు. శనివారం చిట్యాల పట్టణంలో జరిగిని నకిరేకల్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశానికి వెన్నుముకగా నిలుస్తున్న రైతాంగం నేడు అనేక సమస్యలను ఎదుర్కొంటోందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, చింత పల్లి బయ్యన్న, కుమ్మరి శంకర్, చెరుకు పెద్దులు, కత్తుల లింగస్వామి, ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, అరూరి శ్రీను, ఆమనగంటి ఐలయ్య పాల్గొన్నారు.

సోవియట్ రష్యా విప్లవ స్ఫూర్తితో పోరాటాలు సాగించాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: సోవియట్ రష్యా విప్లవ స్ఫూర్తితో శ్రామిక పోరాటాలు సాగించాలని ఎంసీపీఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య పిలుపునిచ్చారు. శనివారం మిర్యాలగూడలో ఎంసీపీఐ యు నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వస్కుల సైదమ్మ అధ్యక్షతన సోవియట్ రష్యా విప్లవ వార్షికోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1917 అక్టోబర్ 17న సోవియట్ రష్యాలో లెనిన్ నాయకత్వంలో సోషలిజం ఏర్పడిందని, మన దేశ క్యాలెండర్ ప్రకారం నవంబర్ 7న సోవియట్ రష్యా సోషలిస్ట్ విప్లవం 109వ వార్షికోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ యు జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి, నాయకులు మోహన్ నాయక్, భరత్, మల్లేష్, రవీందర్, లాలూ, జ్యోతి, సందీప్, కార్తిక్ పాల్గొన్నారు.

జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవ ర్యాలీ

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: మండలంలోని లింగగిరి పిహెచ్‌సి ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ అవగాహన పురస్కరించుకుని శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారిమాట్లాడుతూ పోగాకు, గుట్కా, ఖైని, దూమపానం, మద్యపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం ద్వారా క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ పద్మ, నర్సింగ్ ఆఫీసర్ శివ, పార్మసి ఆఫీసర్ సంతోషి, ఆరోగ్య కార్యకర్తలు చంద్రకళ, ఇందిరాల రామకృష్ణ, ఆశా కార్యకర్తలు ప్రశాంతి, కళమ్మ, స్వరూప, అనిత పాల్గొన్నారు.



రైతు సమస్యలపై జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన కవిత



ప్రజాపక్షం/చందంపేట; నల్గొండ జిల్లా చందంపేట మండలం పోలేపల్లి రైతు వేదిక వద్ద వేరుశేనగ విత్తనాల కోసం ఇబ్బందులు పడుతున్న రైతులను టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శనివారం దేవరకొండ నుండి డిండి వెళుతున్న క్రమంలో మార్గం మధ్యలో పోలేపల్లి రైతు వేదిక వద్ద పెద్ద సంఖ్యలో రైతులు ఎదురుచూస్తుండడాన్ని గమనించిన ఆమె వెంటనే రైతుల వద్దకు వెళ్లి రైతులతో మాట్లాడారు. ముఖ్యంగా మహిళా రైతులతో మాట్లాడి విత్తనాల పంపిణీలో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈసందర్భంగా కవిత మాట్లాడుతూ పార్టీలక తీతంగా అర్హులైన ప్రతి రైతుకు వేరుశనగ విత్తనాలు అందాలని, రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా చూడాలని, రైతులకు సరిపడా విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. గంటల తరబడి రైతులు వేచి ఉండే పరిస్థితి లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు. రైతుల సమస్యలను నేరుగా తెలుసుకొని పార్టీలకతీతంగా అందరికి విత్తనాలు అందాలని జిల్లా కలెక్టర్‌తో మాట్లాడడంతో పోలేపల్లి రైతు వేదిక వద్ద ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.

బిసిలకు 42శాతం రిజర్వేషన్ వచ్చేంత వరకు పోరాడుతాం



ప్రజాపక్షం/గరిడేపల్లి: త్వరలో జరగనున్న స్థానిక సంస్థలైన ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో బిసిలకు 42శాతం రాజకీయ రిజర్వేషన్ వచ్చేంత వరకు, చట్ట సభల్లో 50శాతం రిజర్వేషన్ వచ్చేంత వరకు పోరాటం కొనసాగుతుందని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూశిపాళ ధనుంజయనాయుడు స్పష్టం చేశారు. శనివారం ఆయన గరిడేపల్లిలోని బిసి హక్కుల సాధన సమితి కార్యాలయంలో మాట్లాడారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరుక కాంగ్రెస్‌పార్టీ స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ కల్పించి బిల్లును ఆమోదించి రాష్ట్ర ప్రతికి, గవర్నర్‌కు పంపి రెండు సంవత్సరాలు దాటినప్పటికీ ఆ బిల్లుపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. 2027 జనవరిలో జరగనున్న జనగణనలో కుల గణన చేపట్టాలని జనాభా దామాషాలో ఏ కులం జనాభా ఎంత ఉంటే ఆ కులానికి అంతే పద్ధతుల్లో విద్యా, ఉద్యోగ రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ కల్పిస్తే నష్టం ఏమీటో బిజేపి నేతలు సమాదానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, కొమ్రాజు వెంకట్, మెండెం లింగయ్య, బండారి బిక్షం పాల్గొన్నారు.

పాఠశాలల్లో దీపావళి సంబురాలు



ప్రజాపక్షం/చిట్యాలఃు నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలోని ఆక్‌ఫర్డ్, గ్రీన్‌గ్రోవ్ పాఠశాలల్లో దీపావళి ముందస్తు సంబురాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని దీపాలతో అందంగా అలంకరించి పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. విద్యార్థులు టపాకాయలు కాల్చి ఆనందోత్సహాలతో వేడుకల్లో పా ల్గొన్నారు. ముఖ్యంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వ్యవహర్త పెద్ది నరేందర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, భారతీయ పండుగల విశిష్టతలను తెలుసుకోవాలని సూచించారు. గ్రీన్‌గ్రోవ్ పాఠశాల డైరక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని జీవితాల్లో విజయాలు సాధించాలని తమ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఎస్ జ్యోతి, షేక్ షమీం, ఎం ధనలక్ష్మి, పి రమాదేవి, ఎన్ మాధవి, కె మౌనిక, సంపూర్ణ, డి శిరీష, లింగస్వామి, బి సుకన్య, బి సంతు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడ మార్కెట్ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తాం



ప్రజాపక్షం/మునగాల: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిల సహాయ సహకారాలతో కోదాడ మార్కెట్ అభివృద్ధికి మరింత కృషి చేయనున్నట్లు మార్కెట్ కమిటి చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో వ్యవసాయ మార్కెట్‌కు సంబంధించిన చెక్ పోస్టును తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నియోజకవర్గం నుండి ధాన్యం కొనుగోలు చేసి లారీలపైన వెళ్లే వాహనదారులు చిమిర్యాల, బాలాజీనగర్, బరాఖత్‌గూడెం దగ్గర ఏర్పాటు చేసిన మార్కెట్ చెక్‌పోస్టుల వద్ద చెస్ కట్టి మార్కెట్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కోదాడలో శని, ఆదివారాల్లో గోర్ల, పశువుల సంతకు వచ్చిపోయే రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని మౌలిక సదుపాయలు కల్పించినట్లు తెలిపారు. గతంలో సంతలో దళారుల వ్యవస్థ ఉండేదని, ఇప్పుడు సంతలో దళారుల వ్యవస్థ లేకుండా నేరుగా కొనుగోలుదారుడు, అమ్మకందారుడికి వచ్చి సజావుగా వ్యాపారాలు చేసేకునే విధంగా చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, చిలుకూరు మండల అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమంతు, జిల్లా నాయకులు కాలే సామ్యేలు, నడిగూడెం మాజీ వైస్ ఎంపిపి బడేటి వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షులు తక్కెళ్లపాటి సాయి, నాగులపోషా, షేక్ మహిమూద్, రియాజ్, స్థానిక నాయకులు, యువకులు పాల్గొన్నారు.



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ ఃు పట్టణానికి చెందిన కొలిపాక రమేష్ మే నెలలో గుండెపోటుకు గురికావడంతో సూర్యాపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఈ వైద్యానికి సుమారు రూ.3లక్షలు ఖర్చు కాగా, ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండటంతో కుటుంబ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని పిఆర్‌టియు తెలంగాణ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి జిల్లా శాఖ పక్షాన ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా వైద్య ఖర్చులకు సంబంధించిన ఆర్థిక సహాయం మంజూరయ్యేలా కృషి చేశారు. మంజూరైన చెక్కును శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు నాయకులు తంగెళ్ళ జితేందర్ రెడ్డి, కొట్టె శంకర్, సోమిరెడ్డి శ్రీనివాస రెడ్డి, తుమ్మల సురేందర్ రెడ్డి, శంకర్, షేక్ బషీర్ పాల్గొన్నారు.

పూలే పేరు పెట్టడంపై హర్షం



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిర్యాలగూడ నియోజకవర్గంలోని ఇందిరమ్మ ఇండ్ల కాలనీకి మహాత్మ జ్యోతిరావు పూలే పేరు పెట్టడం పట్ల బీసీ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. శనివారం మిర్యాలగూడ స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని బీసీ జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి అభినందించారు. కాలనీకి మహాత్మ జ్యోతిరావు పూలే పేరు పెట్టడం బీసీ సమాజానికి గర్వ కారణమని, ఈ నిర్ణయం ద్వారా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, దాసరాజు జయరాజు అన్నారు. ఈ నిర్ణయం పట్ల నియోజకవర్గంలోని యావత్ బీసీ సంఘాలు సంతోషంగా ఉన్నాయని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో చెనగోని యాదగిరి, బలుగూరి శ్రీనివాస్, పోలగాని వెంకటేశ్వర్లు, మనీ, ఎస్.కే. జానీ, బసవయ్య గౌడ్, వెంకన్న, యాదయ్య, బంటు కిరణ్, దళిత సంఘ నాయకులు పరశురాములు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి పర్యటనలతో విద్యార్థుల నైపుణ్యాల అభివృద్ధి సాధ్యం

ప్రజాపక్షం/కోదాడ: బాలుర ఉన్నత పాఠశాల క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా విద్యార్థులకు నైపుణ్యాలతో పాటు అచారణాత్మక జ్ఞానం, సంపూర్ణ అవగాహన కలుగుతుందని కోదాడ మండల విద్యాధికారి సలీంషరిఫ్ తెలిపారు. శనివారం పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి ఖమ్మం ఐటి హబ్‌కు క్షేత్ర స్థాయి పర్యటన చేపట్టారు. ఈ పర్యటన వివరాలను తెలుసుకున్న సూర్యాపేట జిల్లా విద్యాధికారి చావా శ్రీనివాసరావు ఖమ్మం ఐటి హబ్‌లో విద్యార్థులను కలుసుకుని సందర్శన స్థలాలను పరిశీలించి వారితో స్ఫూర్తిదాయకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా సలీంషరిఫ్ మాట్లాడుతూ పాఠశాలలో అమలవుతన్న ఒకేషనల్ కోర్సులైన బ్యూటిషియన్, ఇన్సర్మేషన్ టెక్నాలజీకి అనుసంధానంగా ఖమ్మం సైన్స్ మ్యూజియం, ఐటి హబ్ , బ్యూటి సెంటర్లను సందర్శించి విద్యార్థులు సమాచారానిన సేకరించడంతో పాటు వివిధ అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారన్నారు. ఒకేషనల్ కోర్సుల అధ్యాపకులు పి.పద్మ, కె.సరిత, ఉపాధ్యాయులు ఎల్.దేవరాజు, ఎస్‌కె ఖాజామియా, పద్మ, ఎస్‌కె సిద్దిక్, విద్యార్థులు పాల్గొన్నారు.





ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు లబ్ధి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిరుపేదలకు వరం లాంటిదని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నల్లగొండ లోని తన క్యాంపు కార్యాలయంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రైవేట్ హాస్పిటల్స్ లో చికిత్స పొందిన 60 మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా మంజూరు అయిన రూ.33,55,500 విలువ గల చెక్కులను అందజేశారు.

మెరుగైన రహదారుల ఏర్పాటే లక్ష్యం



ప్రజాపక్షం/హాలియా: ప్రజలకు మెరుగైన రహదారులు ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని రెండవ వార్డ్ కౌన్సిలర్ నకిరేకంటి అన్నపూర్ణ సైదులు అన్నారు.శనివారం హాలియా మున్సిపాలిటీలోని రెండో వార్డులో టియుఎఫ్ఐడిసి నిధులతో సిసి రహదారి నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి హాలియా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయించి రహదారులను ఏర్పాటు చేశారా చూస్తున్నారని తెలిపారు.హాలియా మున్సిపాలిటీలో అన్ని రకాల సౌకర్యాలను ప్రజలకు చేరువ చేసేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ వహించి నిధులు తీసుకొస్తున్నారని ఇది శుభ పరిణామం అని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో ఈ వార్డులో సిసి రహదారులు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలను ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరించడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

వీధి దీపాల సమస్యకు వార్డు సభ్యుడి స్పందన

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మాసాన్‌పల్లి గ్రామంలో వీధి దీపాల సమస్యపై గ్రామ 6వ వార్డు సభ్యుడు అట్ల గణేష్ స్పందించారు. శనివారం తన వార్డులోని వీధుల్లో విద్యుత్ దీపాల మరమ్మతులు, అవసరమైన చోట కొత్త వీధి లైట్లు ఏర్పాటు వంటి పనులను చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి వార్డులో సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తున్న 6వ వార్డు సభ్యుడు అట్ల గణేష్‌ను స్థానికులు, కాలనీ వాసులు అభినందించారు.



యువతలో సేవాభావం, సామాజిక బాధ్యతను పెంపొందించాలి

ప్రజాపక్షం/నలగొండ టౌన్: ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి,నాయకత్వ లక్షణాల పెంపునకు,సమాజం పట్ల బాధ్యతాయుతమైన దృక్పథాన్ని అలవర్చడానికి ఎంతో దోహదపడతాయని యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ పేర్కొన్నారు. ఎంజి యూనివర్సిటీలో నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) కార్యాలయాన్ని శనివారం ప్రారంభించారు.అనంతరం యూనివర్సిటీ ఆంఫీథియేటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులను కేవలం విద్యావంతులుగానే కాకుండా మంచి నడవడిక, క్రమశిక్షణ, సేవాభావం,మానవతా విలువలు కలిగిన భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.యూనివర్సిటీ పరిధిలోని అన్ని డిగ్రీ,పీజీ కళాశాలలతో పాటు ఇంటర్మీడియట్ (ప్లస్ టూ) విద్యాసంస్థలకు కూడా ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను విస్తరించేందుకు భవిష్యత్తులో కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి,యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య అంజిరెడ్డి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు విజయ్ కుమార్,అంజనేయులు,షరీఫ్,డాక్టర్ ఆనంద్,రమేష్ నాయక్,డాక్టర్ కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.



రూ.5.14 కోట్ల నిధులు విడుదల

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: నియోజకవర్గ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసిందని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ దేశ్‌ముఖ్ రాధిక అరుణ్‌కుమార్ తెలిపారు. శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతుల సంక్షేమం, సౌకర్యార్థం మార్కెట్లలో మౌలిక సదుపాయల కల్పనకు రూ.5.14 కోట్ల నిధులు విడుదలైనట్లు తెలిపారు. హుజూర్‌నగర్ మెయిన్ యార్డుకు 3.87 కోట్లు, మఠంపల్లి సబ్ యార్డుకు రూ.1.12 కోట్లు, గరిడేపల్లి సబ్‌యార్డుకు 15 లక్షలు నిధులు కేటాయించడం జరిగిందని, హుజూర్‌నగర్ ప్రాంత రైతులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మార్కెట్ల లో ఆధునిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయించిన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రుల సహకారంతో మంజూరైన అభివృద్ధి పనులను త్వరలోనే మంత్రుల చేతుల మీదుగా శంకుస్థాపనలు చేయించి పనులను ప్రారంభిస్తామని అన్నారు.

ప్రభుత్వం చేతగానితనానికి నిదర్శనం

ప్రజాపక్షం/హాలియా: యాసంగి క్రాప్ హాలిడే ప్రకటించి ప్రభుత్వం తన చేతకానితనాన్ని మరోసారి నిరూపించిందని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శనివారం హాలియాలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ నినో సాకు చూపి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను తీవ్రంగా నష్టం చేసిందని ఆరోపించారు.గత ఖరీఫ్ సీజన్లో ఒక పంటకు నీరు ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించి రైతులను నట్టేట ముంచిందని చెప్పారు.ఒక పంటకు సరిపోను మీరు ఉన్నప్పటికీ దానిని వినియోగించడంలో ముఖ్యమంత్రి విఫలమయ్యారని ప్రస్తుత కరువే తెలియజేస్తుందని తెలిపారు.ఎల్ నినో సాకు చూపి రబీ సీజన్లో పంటలు సాగు చేయొద్దని క్రాప్ హాలిడే ప్రకటించడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని చెప్పారు.నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన పనులను కొనసాగించడంలో కూడా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోయిందన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, రవి నాయక్, కర్ణ నర్సిరెడ్డి, నల్గొండ సుధాకర్,పొదిలి శ్రీనివాస్,సురభి రాంబాబు,చిట్టిపోలు శ్రీనివాస్, బైరం కృష్ణ,కడమంచి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్స్‌రే విభాగానికి తాళం..



పారిశుధ్య నిర్వహణ అధ్వానం..
చిన్నారులకు కనీస వసతుల కరువు..
మాజీ ఎమ్మెల్యే కంచర్ల

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు,నిర్వహణ లోపాలపై మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.శనివారం బిఆర్ఎస్ ముఖ్య నాయకులు,కార్పొరేటర్లతో కలిసి ఆయన ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు.ఆసుపత్రికి వచ్చే పేద, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బందితో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవలు,అందుబాటులో ఉన్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో పలు సమస్యలు ఆయన దృష్టికి వచ్చాయి. మూడు సంవత్సరాల క్రితమే మంజూరైన ఎంఆర్ఐ స్కాన్ సేవలు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడంతో పేద రోగులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.సిటీ స్కాన్ సేవలు సక్రమంగా అందడం లేదని,త్రీడీ ఎక్స్‌రే విభాగానికి తాళం వేసి ఉండటాన్ని గమనించి అధికారులను ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్,నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్,సింగం రామ్మోహన్,అభిమన్యు శ్రీనివాస్,దోటి శ్రీనివాస్,మారగోని భవాని గణేష్,పెరిక యాదయ్య,పేర్ల మల్లీశ్వరి అశోక్,రత్నగిరి తారకమ్మ శ్రీనివాస్,కుందూరు దీపికా ప్రవీణ్ రెడ్డి,బాణావత్ దీప్లా,దొడ్డి రమేష్,మాజీ కౌన్సిలర్లు రావుల శ్రీనివాస్ రెడ్డి, మిర్యాల యాదగిరి,భాషపాక హరికృష్ణ,దండంపెల్లి సత్తయ్య,మెరుగు గోపి,కందుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



రైతులను, ప్రజలను ఆదుకోవాలి

ప్రజాపక్షం/మునగాల: రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించి చేతులు దులుపుకున్నది తప్ప కరువు మండలాలకు ప్రత్యేక నిధులు విడుదల చేసి ప్రజలను ఆదుకోవడంలో మాత్రం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకర అజయ్‌కుమార్, మండలపార్టీ అధ్యక్షులు తొగరు రమేష్ లుఅన్నారు. శనివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ పార్టీ సారధ్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెచ్చిన కరువు అని అన్నారు. కరువు మండలాల్లో విబిజి రాంజీ ఉపాధి హామీ పనులను ప్రతి కూలికి 200 రోజులు పని కల్పించి, 500 రూపాయల కనీస కూలి అందచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో కందిబండ సత్యనారాయణ, కోలా ఉపేందర్‌రావు, ఉడుం కృష్ణ, ఎలపొ రామయ్య, గడ్డం లింగయ్య పాల్గొన్నారు.

ఎంబిబిఎస్ విద్యార్థినికి ఆర్థికసాయం

ప్రజాపక్షం/మునగాల: సూర్యాపేట జిల్లా మునగాల మండల కేంద్రానికి చెందిన లంజపల్లి సౌజన్య తండ్రి నాగరాజు ఎంబిబిఎస్ రెండవ సంవత్సరం చదవడానికి కళాశాల ఫీజు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థినిని మునగాల సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ స్పందించి కొంతమంది దాతలు గుండ్లపల్లి మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, రిటైర్డ్ హెచ్ఎం చెన్నూరు నర్సింహారావుల ద్వారా దాస్ సేవా సమితి చైర్‌పర్సన్ గాయత్రి గుప్తాకు వివరించగా వెంటనే స్పందించిన సేవా సమితి వారు కళాశాల ఫీజు లక్షా 35వేల రూపాయలను చెల్లించినట్లు చిల్లంచర్ల ప్రభాకర్ తెలిపారు. అనంతరం సౌజన్య మాట్లాడుతూ మా ఆర్థిక సమస్యను అర్థం చేసుకుని సహృదయంతో ఆర్థికంగా ఆదుకున్న దాసు సేవా సంస్థ చైర్మన్ గాయత్రి గుప్తా, చిల్లంచర్ల ప్రభాకర్, చెన్నూరు నర్సింహారావు, వెంకటరామిరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

క్యాన్సర్‌పై అవగాహన



ప్రజాపక్షం/మేళ్లచెరువు: ముందస్తు గుర్తింపు, అవగాహన ద్వారానే క్యాన్సర్ మహమ్మారిని నిర్మూలించవచ్చని మేళ్లచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి నిఖిల్ నిరూపమ్ అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా శనివారం పిహెచ్‌సిఓ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని ఆసుపత్రి నుండి చెక్ పోస్టు సెంటర్ మీదుగా పంచాయతీ కార్యాలయం వరకు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు క్యాన్సర్ వ్యాధి లక్షణాలపై నిర్లక్ష్యం వహించకుండా ప్రాథమిక దశలోనే స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రాజ్‌కుమార్, ఫార్మసిస్ట్ రాజేష్, ల్యాట్ టెక్నిషియన్ శ్రీనివాసరెడ్డి, స్టాఫ్‌నర్సు సరిత, ఎఎన్ఎం లక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



ప్రజాపక్షం/గుండాల; మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో ముందుకు వెళుతూ పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ సేవలు వేలకట్టలేనివాని అందులో భాగంగా గుండాల మండలం వెల్మజాల గ్రామానికి చెందిన గడ్డం సుమతి మరణించడంతో విషయం తెలుసుకున్న మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ సుమతి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపి రూ. 5వేలను ఆర్థిక సాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్, బాలకొమురమ్మ, పాండు, పరశురాములు, శుభాష్, అనిల్, లక్ష్మణ్, రాజు పాల్గొన్నారు.

ట్రస్మా మండల అధ్యక్షుడిగా పంతంగి భాస్కరాచారి

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: పట్టణంలోని కృష్ణ వేణి టాలెంట్ స్కూల్ లో శనివారం జిల్లా ట్రస్మా ఆధ్వ ర్యంలో మండల ఎన్నికలను నిర్వహించారు.జిల్లా అధ్య క్షుడు పాలకూర్ల వెంకటేశం కోశాధికారి వంగూరి పాండు ఉపాధ్యక్షుడు సింగనబోయిన సత్యనారాయణ సమక్షంలో జరిగిన సమావేశంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు.అధ్యక్షుడుగా పంతంగి భాస్కరాచారి ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల తిరిమల్ రెడ్డి కోశాధికారిగా కటికరెడ్డి దామోదర్ రెడ్డి ఉపాధ్యక్షుడిగా నామని భాస్కర్ పాదెపల్లి విశ్వనాధ్ కార్యవర్గ సభ్యులను ఎన్నుకు న్నారు.ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు గాదే స్వామి రెడ్డి మెరుగు మధు ,దుర్గా ప్రసాద్ ,రంగారావు,శ్రవన్ చారి తదితర ఉపాధ్యాయ సిబ్బంది వారికి అభినంద నలు తెలిపారు.

కల్టివా రిటేల్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభం



ప్రజాపక్షం/అడ్డగూడూరు: రైతులకు సేవలను అందించడానికి కల్టివా రిటైల్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారం భించినట్లు సంస్థ అధినేత శ్రీధర్ తెలిపారు. శనివారం అడ్డగూడూరు మండల కేంద్రంలో వారి బ్రాంచ్ కల్టివా క్రాప్ క్లీనిక్‌ను స్థానిక సర్పంచ్ పూజరి వనజ సైదులు గౌడ్, రైతులతో కలసి ప్రారంభించి రైతులకు సూచనలు సలహాలు అందజేసారు. రైతులకు శాటిలైట్ తో సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు అమర్, మధు, ప్రవీణ్, మల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

కృష్ణవేణి పాఠశాలలో ముందస్తు దీపావళి



ప్రజాపక్షం/రామన్నపేట: రామన్నపేట మండల కేం ద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు దీపావళి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించా రు. వేడుకలలో భాగంగా దీపాలు వెలిగించి లక్ష్మీ దేవికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి మా ట్లా డుతూ విద్యార్థులకు దీపావళి పండుగ ప్రాము ఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులు పాఠశాల మైదా నంలో దీపావళి పండుగను పురస్కరించుకొని భంగి మల ఆకారంలో వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ బి.సురేష్, అకాడమీ డైరెక్టర్ జెవిఎన్ఎస్ మణి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎండిపోయిన వరి పంటల నమోదు

ప్రజాపక్షం/నాంపల్లి :మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడంతో మండల పరిధిలోని శర్భాపురం రెవె న్యూ పరిధిలో శనివారం కరువు ప్రభావిత ప్రాంతంగా పంటల నమోదు కార్యక్రమాన్ని ఏఈఓ గణేష్ నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో ఎండి పోయిన వరి పంటలను పరిశీలించి,సంబంధిత వివరా లను ప్రభుత్వ పోర్టల్‌లో నమోదు చేశారు.ఈ కార్యక్ర మంలో శర్భాపురం గ్రామ సర్పంచ్ నడింపల్లి యాదగిరి గౌడ్,నామ నాయక్ తండా సర్పంచ్ వడిత్య రాజేందర్‌తో పాటు రైతులు ఎడుదోడ్ల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు దూరమైన రేఖల



తిరిగి బిఆర్ఎస్‌లోకి వెళ్లేందుకు భద్రాద్రి సిద్ధం నామినేటెడ్ పదవి హామీ నెరవేరలేదనే అసంతృప్తి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నాయ కుడు,క్రిస్టియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రేఖల భద్రాద్రి కాంగ్రెస్ పార్టీకి దూరమై తిరిగి బిఆ ర్ఎస్‌లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నట్లు రాజ కీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బిఆర్ఎస్‌లో ఉన్న రేఖల భద్రాద్రిని నామినేటెడ్ పదవి ఇస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.దీంతో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరి,సొంత ఖర్చులతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోసం ప్రచారం నిర్వహించడంతో పాటు క్రిస్టియన్ మైనార్టీ వర్గాల ఓట్లను కాంగ్రెస్ పార్టీకి మళ్లించేందుకు ఎంతో కృషి చేశారు.అయితే కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత తనకు ఇచ్చిన హామీ మేరకు నామినేటెడ్ పదవి దక్కకపోవడంతో ఆయన అసంతృప్తికి గురై నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చినప్పటికీ ఆయ నకు ఎలాంటి నామినేటెడ్ పోస్టు దక్కలేదు.హామీ ఇచ్చిన నేతలు ఆ తర్వాత ముఖం చాటే శారు.దీంతో గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ఆయన తిరిగి బిఆర్ఎస్ లో చేరేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమా చారం.మరోవైపు రేఖల భద్రాద్రిని తిరిగి పార్టీలోకి ఆహ్వానించేందుకు బి ఆర్ఎస్ నాయకులు కూడా ఆసక్తి చూపుతున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. భద్రాద్రి బిఆర్ఎస్‌లోకి వస్తే క్రిస్టియన్ ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి దూరం అయ్యే అవకాశం కూడా ఉందని చర్చనడుస్తుంది.అయితే రేఖల పార్టీ మార్పుపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

పోచంపల్లి వద్ద జంక్షన్ ఏర్పాటు చేయాలని వినతి



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: కొత్తగా నిర్మిస్తు న్నకొత్తగూడెంభదాచలం హైవేపై పోచంపల్లి వద్ద బ్రిడ్జి అండర్ పాస్ మార్గం కాకుండా జంక్షన్ ఏర్పాటు చేయాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు శనివారం భువనగిరిఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి వినతి సమర్పించారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే హైవే అథారిటి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సాధ్యాసాధ్యాలను అడిగి తెలుసు కున్నారు.జంక్షన్ ఏర్పాటుకు అవకాశాలు న్నాయా? అని వివరాలు అడిగారు.సంబంధిత అధి కారులు జంక్షన్ ఏర్పాటు చేయడంవల్ల హైవే పై ప్రయాణించే వాహనాలు,స్థానిక రాకపోకలు సాగించే వాహనాల మధ్య ప్రమాదాలు జరిగే అవ కాశాలు ఉన్నాయని తెలిపారు.ముఖ్యంగా ఎక్స్ ప్రెస్ హైవే కాబట్టి అధిక వేగంతో ప్రయాణి స్తాయి.ప్రమాదాల తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని వివరించారు.జంక్షన్ కంటే ప్లై ఓవర్ బ్రిడ్జినే భద్రత రక్షణ ఉంటుందనీ ప్రమాదాలకు తావే ఉండదనే వాస్తవ కోణాన్ని స్పష్టం చేశారు. దీంతో ఎమ్మెల్యే మాట్లాడుతూ పోచంపల్లి ప్రాంత వాసుల అవసరాలను భవిష్యత్తులో పెరిగే రాకపోక లను దృష్టిలో ఉంచుకొనిహైవేపైకి వెళ్ళేందుకు తిరిగి పోచంపల్లికి చేరుకునేందుకువీలుగా తగిన అప్రోచ్,ఎగ్జిట్ మార్గాను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

నేటి తరానికి పల్లా కిష్టారెడ్డి జీవితం ఆదర్శప్రాయం



ప్రజాపక్షం/దేవరకొండ; నేటి తరానికి పల్లా కిష్టా రెడ్డి జీవితం ఆదర్శప్రాయం అని సిపిఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. శని వారం దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామంలో సిపిఐ సినియర్ నాయకులు (1959 నుండి 1982 వరకు ఏకగ్రీవ సర్పంచ్) పడమటి పల్లి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాతల్లో ఒకరైనా మాజీ గ్రామ శాఖ కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ పల్లా కిష్టారెడ్డి 42వ వర్ధంతి సందర్భంగా ఆయన స్మారక స్థూపం వద్ద కిష్టారెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్‌రెడ్డి, శాఖ కార్యదర్శి పల్లా రంగారెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్య క్షులు ఆంజనేయులు, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యాదయ్య, రాందేవ్‌రెడ్డి, నాయకులు భూపా లరెడ్డి, మాధవరెడ్డి, ధర్మ, శాఖ సహాయ కార్యద ర్శులు గోవర్ధన్, సభ్యులు భారీములు, నర్సింహా, జంగయ్య, కృష్ణయ్య, రాజు, ప్రభాకర్, రాములు, సంజీవ, రాజు, వెంకట్‌రెడ్డి, బాల్రం, కృష్ణయ్య, రమేష్, లక్ష్మ య్య, మహేష్, మున్నీ, భాగ్యమ్మ, సోమ్లు, లింగయ్య, తిరుపతయ్య పాల్గొన్నారు.

అక్రమంగా బెల్ట్ షాపులు నడిపితే చర్యలు తప్పవు



ప్రజాపక్షం/నాంపల్లి : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న 32 మంది నిర్వాహకులకు అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించి,తహసీల్దార్ అంబటి అంజనేయులు ఎదుట లక్ష రూపాయల చొప్పున బైండోవర్ చేసి నట్లు నాంపల్లి ఎస్ఐ కే.లింగారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా బెల్ట్ షాపులు నిర్వహించడం చట్టరీత్యా నేరమని పేర్కొ న్నారు.అక్రమ మద్యం విక్రయాల వల్ల గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగడంతో పాటు ప్రజల ఆరోగ్యం, కుటుంబాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని అన్నారు.ఇకపై ఎవరైనా అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహించినా,నిబంధన లకు విరుద్ధంగా మద్యం విక్రయించినా వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు.గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు పోలీస్ శాఖ నిరం తరం నిఘా కొనసాగిస్తుందని,ప్రజలు కూడా అక్రమ బెల్ట్ షాపుల సమాచారాన్ని పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఎస్ఐ కోరారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటు కోల్పోయిన వారికి మరో అవకాశం

ప్రజాపక్షం/యాదాద్రిభువనగిరి: ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటు కోల్పోయిన వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని ఈ అవకాశాన్ని ఓటు హక్కు కోల్పోయిన వారు సద్వినియోగం చేసుకో వాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి శనివారం తెలియజేసారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (SIR) ప్రక్రియలో భాగంగా గైర్హాజరు, చిరునామాలో అందుబాటులో లేక పోవడం, మరణం, డూప్లికేట్ (ASర్రా) తదితర కారణాలతో ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించబడిన వారికి భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించింది. ఈ నిర్ణయం ప్రకారం అర్హులైన ఓటర్లు తమ పేర్లను తిరిగి ఓటర్ల జాబి తాలో చేర్చుకునేందుకు సంబంధిత ఎన్యూమరేషన్ ఫారంతో పాటు అవసరమైన స్వీయ ధృవీకరణ పత్రాన్ని సమర్పించవచ్చు. ఇందు కోసం గతంలో తప్పనిసరిగా సూచించిన ఫారం6 సమర్పించాలనే నిబంధనను ఎన్నికల సంఘం సడలించింది.

కాంగ్రెస్ నూతన మండల కమిటీ ఏర్పాటులో సామాజిక సూత్రం

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: పోచంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆపార్టీ మండల అధ్య క్షుడు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,డిసిసి ప్రెసిడెంట్,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు సామాజిక న్యాయం పాటిస్తూ అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన కమిటి 21మంది జాబితాను ఆయన అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో విడుదల చేశారు.ఉపాధ్యక్షులుగా గట్టు రాంరెడ్డి కాసుల బాలకృష్ణ గౌడ్ ప్రధాన కార్యదర్శులుగా పడాల సతీష్ చారి బోదాసు ఈదయ్య బద్దం రాజేశ్వర్ గౌడ్ కంటే లింగస్వామి యాదవ్ సెక్రట రిలుగా గుర్రం సత్యపాల్ రెడ్డి రేపల్లి యాదగిరి బంటు గణేష్ కందాల గణేష్ పగుడాల అంజయ్య కొత్తపల్లి శ్రీశైలం ఎక్జిక్యూటివ్ మెంబర్స్‌గా గంగదేవి నర్సింహా దోసపాటి రాజు దుర్గం పాపయ్య కాసుల సత్తయ్య కే గోవర్ధన్ గౌడ్ శాపాక కిష్టమ్మ కుంభం శ్రీలత రావుల సంధ్య పగిళ్ళ సాయి ప్రియ కమిటీలో ఉన్నట్లు వివరాలు వెల్లడించారు.

కొనుగోలు కేంద్రాల సద్వినియోగం



ప్రజాపక్షం/తుర్కపల్లి: తెలంగాణా రాష్ట్రంలో రైతుల శ్రేయస్సు కోసమే ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని,రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొను గోలు కేంద్రాల్లోనే అమ్మి, వరి ధాన్యం కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తుర్కపల్లి మండల పిఏసిఎస్ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్ రైతులకు సూచించారు. తుర్కపల్లి మండలంలోని రామోజీ నాయక్ తండాలో పిఏసీఎస్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, సుదర్శన్ గౌడ్, మోహన్ బాబు, సర్పంచ్‌లు సతీష్ నాయక్, రజిని సురేందర్, రమేష్ , రాజారాం నాయక్, పిఏసీఎస్ వైస్ చైర్మన్ సుదర్శన్ గౌడ్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికైన వెంకటేష్

ప్రజాపక్షం/రామన్నపేట: డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ నేషనల్ అవార్డు 2026 సంవత్సరమునకు గాను దళితరత్న యువజన సంఘం అధ్యక్షుడు, యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం పల్లివాడ గ్రామ వాస్తవ్యులు వడ్డెపల్లి వెంకటేష్ ఎంపికై నట్లు జాతీయ అవార్డు కమిటివారు ప్రకటించారు. అవార్డు సెలెక్షన్ కమిటి నేషనల్ చైర్మన్, బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధా కృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్లోని బహుజన సాహిత్య అకాడమి జాతీయ కార్యాలయములో అందజేశారు. ఈ సంధ ర్భంగా నల్లా రాధాకృష్ణ మట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి., బి.సి. & మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహు జన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏట ప్రజా ఉద్యమకారులకు, సంఘసేవకులకు, రచయితలకు, కవులకు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు. ఈ సంవత్సరం నవంబర్ 15వ తేదిన దేశరాజధాని న్యూ ఢిల్లీలో నిర్వహించే బహు జన సాహిత్య అకాడమీ 20వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగ ఈ అవార్డును అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.



అక్తర్ అలీ కుటుంబానికి పరామర్శ

ప్రజాపక్షం/నకిరేకల్ : పట్టణంలోని 12వ వార్డుకు చెందిన అక్తర్ అలీ బ్రెయిన్‌స్ట్రోక్‌తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అక్తర్ అలీ మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ,కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫస్టో నెంబర్ చామల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి,నకిరేకంటి నరేందర్,యాసారపువెంకన్న తదితరులు ఉన్నారు.

బేకరీ ప్రారంభం



ప్రజాపక్షం/నకిరేకల్ : పట్టణంలోని మూసీ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన గుస్టోస్ కేక్స్, బేక్స్ బేకరీని శనివారం ప్రభుత్వ విప్,స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు.అనంతరం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి,బేకరీ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన బేకరీ ఉత్పత్తులను అందించాలని నిర్వాహకులకు సూచించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



ప్రజాపక్షం/నకిరేకల్ : స్థానిక పద్మశాలి భవనంలో పట్టణ పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పొట్టబత్తుల పార్థసారథి అధ్యక్ష తన జిల్లా,మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.నకిరేకల్,శాలిగౌరారం,కేతేపల్లి, కట్టంగూరు మండలాలకు చెందిన ఆరుగురు ఉత్తమ ఉపాధ్యాయులు రాపోలు సత్యవతి,పాపని వెంకటరమణ,ముషం శ్రీనివాస్,మిర్యాల చంద్రశేఖర్,దొంత లక్ష్మి,పిల్లలమర్రి సంతోష్‌లను ముఖ్యఅతిథిగా విచ్చేసిన పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మూడుదుళ్ల కృష్ణమూర్తి సత్కరించారు. కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి సంగెం వెంకటమోహన్,చిక్కా చంద్రమౌళి,కోట రామశాంతం,కోట మల్లయ్య పాల్గొన్నారు.

మెరిట్ లిస్ట్ విడుదల

ప్రజాపక్షం/రామన్నపేట: మండల పరిధిలోని బోగారం గ్రామంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ పోస్టుకు సంబంధించిన ఎంపిక ప్రక్రియలో భాగంగా, అర్హులైన అభ్యర్థుల మెరిట్ లిస్ట్‌ను అధికారికంగా ప్రదర్శించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వివరాలను పరిశీలించిన అనంతరం తయారు చేసిన మెరిట్ జాబితాను బోగారం గ్రామపంచాయతీ కార్యాలయ నోటీసు బోర్డుపై అందుబాటులో ఉంచారు. గ్రామపంచాయతీ పరిధిలోని అభ్యర్థులు నేరుగా కార్యాలయానికి వెళ్లి తమ పేరు, మెరిట్ వివరాలను పరిశీలించుకోవాలని సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ తెలిపారు. మెరిట్ లిస్టులో చోటు దక్కించుకున్న అభ్యర్థులకు అతి త్వరలోనే నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థుల నిరసన



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : యువజన ఉత్సవాల్లో నిర్వహించిన డ్యాన్స్ పోటీల్లో న్యాయ నిర్ణేతలు సరైన నిర్ణయం తీసుకోలేదని, తమ ప్రతిభకు తగిన గుర్తింపు ఇవ్వకుండా అన్యాయం చేశారని జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం కలెక్టరేట్ ఎదుట తమ నిరసనన వ్యక్తం చేశారు. మరుగున పడుతున్న విద్యార్థుల కళలను వెలికితీయాలనే ఉద్దేశంతో యువజన ఉత్సవాల్లో లైవ్ డ్యాన్స్‌కు ప్రాధాన్యత ఇవ్వడం మంచి ఆలోచనేనని, అయితే పోటీల్లో అందరికి సమాన న్యాయం జరగాలని విద్యార్థులు కోరారు. ఎలాంటి రికార్డింగ్ పాటలు లేకుండా సింగర్ స్వయంగా పాటపాడుతూ డప్పు వాయిస్తుండగా తమ విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారని తెలిపారు. అయితే జడ్జిమెంట్ సమయంలో అదనంగా ఒక అమ్మాయిని ప్రదర్శనలో చేర్చారనే కారణంతో తమకు మొదటి బహుమతి రాలేదని చెప్పడం సరికాదన్నారు. మరోవైపు లైవ్ ప్రదర్శనలకు బదులుగా రికార్డింగ్ పాటలతో నృత్యం చేసిన వారికి, ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన కళాకారులు పాడిన పాటలకు ప్రదర్శనలు ఇచ్చిన వారికి మొదటి బహుమతి ఇచ్చారని ఆరోపించారు. ఖమ్మం కళాకారులతో కలిసి ప్రదర్శన ఇచ్చిన తమను మాత్రం తిరస్కరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సపవత్ రోషిని, జూలూరి హర్షిత, నక్క శరణ్యశ్రీ, జనగం వైష్ణవి, జూలూలి అనిత, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

ధాన్యానికి కనీస మద్ధతు ధర కల్పించాలి



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : జిల్లాలో రైస్ మిల్లర్లు సిండికేట్‌గా ఏర్పడి రైతుల వద్ద నుంచి వరి ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్ధతు ధర కంటే తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున్ రెడ్డి ఆరోపించారు. మిల్లర్ల అక్రమ కొనుగోళ్లపై సమగ్ర విచారణ జరిపి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం సూర్యాపేట జిల్లా కమిటి ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ హరిసింగ్‌కు కలెక్టరేట్‌లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత వరి ధాన్యం కొనుగోళ్ల సందర్భంగా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎంతో కష్టపడి పండించిన ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకొస్తే పలువురు రైస్ మిల్లర్లు పరస్పరం కుమ్మక్కై సిండికేట్‌గా ఏర్పడి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందాల శంకర్ రెడ్డి, మట్టిపల్లి సైదులు, కోట గోపి, వీరబోయిన రవి, జె. నరసింహారావు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను పూర్తి చేయాలి



ప్రజాపక్షం/నకిరేకల్ : పట్టణ ప్రజల,వ్యాపారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వెజ్,నాన్‌వెజ్ మార్కెట్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు.శనివారం అసంపూర్తిగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపైనే కూరగాయలు, చేపలు,చికెన్, మటన్ విక్రయాలు జరగడం వల్ల వ్యాపారులు, మహిళలు,పాదచారులు,కష్టమర్లు పడుతున్న ఇబ్బందులను ప్రస్తావించారు.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రూ. 2 కోట్లకు పైగా అంచనా వ్యయంతో ఈ మార్కెట్ల నిర్మాణానికి 2021 జూలైలో పరిపాలనా అనుమతులు తీసుకుని, అదే ఏడాది డిసెంబర్ నాటికి పనులు ప్రారంభించామన్నారు. ఈకార్యక్రమంలో ఆపార్టీ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సోముల కేశవ రాజు,యూత్ విభాగం మండల అధ్యక్షుడు పేర్ల కృష్ణకాంత్,నాయకులు పెండెం సదానందం పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటుకున్న సహోద్యోగులు



ప్రజాపక్షం/చివ్వెంల : సహోద్యోగుల కష్టసుఖాల్లో ఒక కుటుంబంలా అండగా నిలువాలన్న జిల్లా ఎస్‌పి కె. నరసింహ పిలుపుతో సూర్యాపేట జిల్లా పోలీస్ సిబ్బంది మానవత్వాన్ని చాటుకున్నారు. చివ్వెంల పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న బాలకృష్ణ అకస్మాత్తుగా గుండెపోటుకు గురై అనారోగ్యానికి గురయ్యారు. మెరుగైన వైద్యం కోసం ఆయనను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో బాలకృష్ణ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలువాలనే ఉద్దేశ్యంతో జిల్లా పోలీస్ సిబ్బంది, ఏకమై తమవంతు సహకారం అందించారు. అందరూ కలిసి సేకరించిన రూ.1లక్ష నగదును చివ్వెంల ఎస్ఐ మహేశ్వర్ బాలకృష్ణ కుటుంబ సభ్యులకు అందజేశారు. సహోద్యోగి కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలవడం పోలీస్ కుటుంబంలోని ఐక్యత, మానవత్వానికి నిదర్శనమని ఎస్‌పి కె. నరసింహ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షుడు రమేష్, పోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



పంట పొలాల పరిశీలన

ప్రజాపక్షం/అర్వపల్లి : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు డాక్టర్ పరిమిల, డాక్టర్ చంద్ర శేఖర్, డాక్టర్ సంధ్యారాణిలు మండలంలోని వెల్పుచర్ల గ్రామంలో శనివారం వరి, ఆయిల్ ఫామ్ తోటలను, పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్‌లో కలుపు నివారణ సరిగా చేపట్టనప్పుడు కొమ్ము పురుగు ఉధృతి పెరిగే అవకాశం ఉంటుందన్నారు. పోషకాల యాజమాన్యం సరిగ్గా చేపట్టినప్పుడే అనుకున్న దిగుబడి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గణేష్, వ్యవసాయ విస్తరణ అధికారి సత్యం, గ్రామ రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన



ప్రజాపక్షం/పెన్‌పహాడ్ : స్మార్ట్‌ఫోన్, ఇంటర్నెట్ వాడకం పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు సైబర్ మోసగాళ్ల బారిన పడకుండా ఉండేందుకు సూర్యాపేట పోలీస్ శాఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్ పట్ల విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కళాజాత బృందం సాంస్కృతిక ప్రదర్శలు, ఆటపాటలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. నిత్య జీవితంలో ఎదురయ్యే సైబర్ మోసాలను, ఆన్‌లైన్ గేమింగ్ యాప్స్ వల్ల జరిగే నష్టాలను, సోషల్‌మీడియా అకౌంట్ల భద్రతను పాటలు, నాటికల ద్వారా కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించి విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కృష్ణప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, సునీత, పోలీస్ సిబ్బంది భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

142వ మాస కల్యాణం



ప్రజాపక్షం/నకిరేకల్: నకిరేకల్ పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం 142వ మాస కల్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.రాచకొండ భాస్కర్‌గౌడ్‌వరమ్మ దంపతులు కల్యాణోత్సవాన్ని నిర్వహించడంతో పాటు అన్నప్రసాద వితరణకు దాతలుగా వ్యవహరించారు.ఆలయ ప్రధాన అర్చకులు జిగురు లక్ష్మీనర్సింహమూర్తి, వెంకన్నశర్మ ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణ వేడుక సంప్రదాయబద్ధంగా సాగింది.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఉప్పల రమేష్,ధర్మకర్తలు కొండ వెంకన్నగౌడ్,బొప్పని యాదగిరి,చెన్న చంద్రశేఖర్ నేత,కందాల ప్రవీణా రత్నారెడ్డి,మాజీ చైర్మన్ కొండ జానయ్య గౌడ్,శివగురు స్వామి కట్టగూరి వెంకన్నగౌడ్,వీర్లపాటి దయాకర్ గుప్తా,కందగట్ల వెంకటేశ్వర్లు,మైలవరపు సోమిరెడ్డి,వనమా కృష్ణమూర్తి,చంద్రయ్య టైలర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నినోపై అవగాహన

ప్రజాపక్షం/మర్రిగూడ : మండల పరిధిలోని రాజపేట తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం సమ భావన సంఘాల ఆధ్వర్యంలో ఎల్ నినో ప్రభావం,నీటి కొరతపై మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ వెంకట్ రెడ్డి,బీడీఎస్ పీకే విజయ్ హాజరై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎల్ నినో ప్రభావంతో వర్షాభావం, నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్, వీఓఏ కల్పన,మహిళా సంఘాల సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



రైతుల పరస్పర అంగీకారంతో బాట సమస్యకు పరిష్కారం

ప్రజాపక్షం/మర్రిగూడ : మండలంలోని సరంపేట తండా గ్రామంలో సర్వే నంబర్ 330లో గత రెండు సంవత్సరాలుగా 15 మంది రైతులు తమ పొలాలకు వెళ్లే బాట కోసం ఎదుర్కొంటున్న సమస్యకు శనివారం పరిష్కారం లభించింది.రైతుల పరస్పర అంగీకారంతో,ట్రైనీ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ సమస్య పరిష్కారానికి మార్గం సుగమమైంది.బాట విషయంలో ఇరు వర్గాల మధ్య ఉన్న అపోహాలు, వివాదాలను అధికారులు సామరస్యంగా పరిష్కరించారు.విచారణకు చండూరు ఆర్డీఓ శ్రీదేవి, తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్, జీపీఓ, సర్పంచ్ హాజరయ్యారు. వారు క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులతో మాట్లాడి ఇరువైపులా ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకున్నారు. దీంతో రైతులకు పొలాలకు వెళ్లేందుకు బాట అందుబాటులోకి వచ్చింది.రెండేళ్లుగా బాట లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పుడు సమస్య పరిష్కారం కావడంతో సంతోషంగా ఉందని రైతులు తెలిపారు.

బోర్లు, మోటర్లు మంజూరు చేయించాలని వినతి



ప్రజాపక్షం/మర్రిగూడ :మండలంలోని కొండూరు గ్రామపంచాయతీ పరిధిలో రెండు తండాలు, ఒక గూడెం, రెండు కాలనీలు ఉండటంతో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని,బోర్లు, మోటర్లు మంజూరు చేయించాలని కోరుతూ సర్పంచ్ శనివారం ట్రైనీ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ నీళ్లు కేవలం తాగడానికి మాత్రమే సరిపోతున్నాయని, స్నానాలు చేయడానికి, బట్టలు ఉతుక్కోవడానికి, పశువులు, గొర్రెలు తాగడానికి నీళ్లు సరిపోవడం లేదని తెలిపారు.తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ట్రైనీ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి వినతి పత్రాన్ని స్వీకరించి,సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అనిరెడ్డిని పరామర్శించిన సర్వోత్తమ్ రెడ్డి

ప్రజాపక్షం/పెన్‌పహాడ్ : మండలంలోని అనిరెడ్డిగూడెం గ్రామంలో ఇటీవల కంటి శస్త్రచికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అనిరెడ్డి వెంకట్ రెడ్డిని నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల శాసనమండలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుబ్బాక నర్సింహా రెడ్డి, మాచారం గ్రామ సర్పంచ్ ఇటికల శ్రీను, మాజీ జడ్‌పిటిసి పిన్నెని కోటేశ్వరరావు, సర్పంచులు శోభ శ్రీనివాస్, నన్నెపంగు కలమ్మ పాల్గొన్నారు.



పిల్లల అభిప్రాయాలే ప్రాధాన్యం...

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : సూర్యాపేట జిల్లాను చైల్డ్ ఫ్రెండ్లీ జిల్లాగా తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం మరో ముందడుగు వేసింది. పిల్లల అభిప్రాయాలు, అవసరాలు, సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు యూనిసెఫ్ సహకారంతో చేపట్టిన లిజనింగ్ టు చిల్డ్రన్ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మహిళా, శిశు సంక్షేమ శాఖతోపాటు వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం చేపట్టారు. జిల్లాలో గుర్తించిన 100 పాఠశాలల్లో జిల్లా పరిషత్, ప్రభుత్వ, గురుకుల, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన సుమారు 6వేల మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రూప్ డిస్కషన్ల ద్వారా తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించారు. తమ ఆలోచనలు, అభిరుచులు, భవిష్యత్తు లక్ష్యాలతోపాటు పాఠశాలలు, గ్రామాల్లో తమకు సురక్షితంగా అనిపించే ప్రాంతాలు, ఇబ్బందులు ఎదురయ్యే ప్రదేశాల గురించి వివరించారు.



తమ గ్రామాలు, పాఠశాలల్లో ఎలాంటి సౌకర్యాలు ఉండాలనుకుంటున్నారో, పిల్లలకు అనుకూలమైన అంశాలేమిటో, ఎదురవుతున్న సమస్యలేమిటో తెలియజేశారు. విద్యార్థులు ఎలాంటి భయం, సంకోచం లేకుండా ఉత్సాహంగా చర్చల్లో పాల్గొని తమ మనోభావాలను వ్యక్తం చేశారు. పిల్లల అభిప్రాయాలను వినడం, వారి హక్కులను పరిరక్షించడం ద్వారా మాత్రమే చైల్డ్‌ఫ్రెండ్లీ జిల్లాను నిర్మించగలమని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



ప్రజాపక్షం/హుజూర్‌నగర్: విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలను అదిరోహించాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో భాగంగా స్కూల్ అభివృద్ధి పనులకు రూ.30 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందులో భాగంగా సివిల్ వర్క్స్, మేజర్, మైనర్ రిపేర్ పనులను పరిశీలించారు. ప్లే గ్రౌండ్ లెవల్ చేయించి బెస్‌బాల్, వాలీబాల్ కోర్టును తయారు చేయమని సూచించారు. అలాగే కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించి ల్యాబ్‌ను త్వరగా పూర్తి చేయాలని అదేశించారు. మిగిలిన అన్ని పనులను నవంబర్ 20వ తేదీలోపు పూర్తి చేయాలని అదేశించారు. 9వ తరగతి విద్యార్థుల వద్దకు వెళ్లి పిల్లలను చదివించి ప్రశ్నలు అడిగి జవాబులను రాబట్టి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉపాధ్యాయుల చెప్పిన విధంగా చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం దాడి నర్సిరెడ్డి, ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్, డి ఈ రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నార్కట్ పల్లి పాస్టర్ ఫెలోషిప్ కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: క్రైస్తవ సమాజ నిర్మాణ బలోపేతానికి కృషి చేస్తామని పాస్టర్ ఫలోషిప్ కమిటీ ప్రధాన కార్యదర్శి చింత సైదులు పాల్ పేర్కొన్నారు.శనివారం నల్లగొండ పట్టణంలోని ఎన్‌జిఓస్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో నార్కట్ పల్లి పాస్టర్ ఫెలోషిప్ కమిటీని ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా చింత సైదుల్ పాల్, ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ మోజెస్, సహాయ కార్యదర్శిగా చింత మనిషాలను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో రోజు రోజుకు క్రైస్తవులపై దాడులు పెరిగిపోతున్నాయని ఈ దాడులను అరికట్టేందుకు తమ వంతుగా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.అదేవిధంగా ఇటీవల ఇద్దరు మహిళ క్రైస్తవులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా ప్రత్యేక చట్టం తీసుకురావాలని వారు కోరారు.అనంతరం పాస్టర్ ఫలోషిప్ కమిటీ అధ్యక్ష్యర్యంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పాస్టర్స్ మోజెస్,దేవసరి పౌలు కుటుంబ సభ్యులకు రెండు వేల చొప్పున 4000 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఫెలోషిప్ కమిటీ సభ్యులు పాస్టర్ జాన్ బాబు పాస్టర్ జార్జి పాస్టర్ సుధాకర్, స్టీఫన్ దేవసరి పాల్, ఏసుదాస్,యాకోబ్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణమ్మకు పూజలు.. వీరేశానికి కృతజ్ఞతలు

ప్రజాపక్షం/నకిరేకల్: కృష్ణా జలాలతో నకిరేకల్ నియోజకవర్గంలోని చెరువులు,కుంటలు నిండుకుండల్లా మారి అలుగులు పారుతుండటంతో గ్రామాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.ఈనేపథ్యంలో కేతపల్లి మండలం ఇనుపాముల గ్రామంలోని నల్లచెరువు వద్ద గ్రామస్థులు గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.చెరువులకు కృష్ణా జలాలను మళ్లించేందుకు కృషి చేసిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటానికి పుష్పాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజార్ల శంభయ్య,ఆత్మ చైర్మన్ మహేందర్‌రెడ్డి, గ్రామ సర్పంచి బొజ్జ సుందర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వీరేశం ప్రత్యేక చొరవతో ఐటిపాముల చెరువు ద్వారా మండలంలోని పలు గ్రామాల చెరువులు, కుంటలకు కృష్ణా జలాలు చేరుతున్నాయని తెలిపారు.దీంతో తాగునీటి అవసరాలు తీరడంతో పాటు భూగర్భ జలమట్టాలు పెరిగి,వేసవిలో నీటి ఇబ్బందులు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.



ఒబిసి కులగణనపై రాహుల్ గాంధీ మౌనం వీడాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిర్యాలగూడ, నవంబర్ 7: దేశంలో ప్రతిరోజూ ఓట్ల చోరీ గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, 80 కోట్ల మంది బీసీల హక్కులైన ఓబీసీ కులగణన అంశంపై ఎందుకు మాట్లాడటం లేదని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ప్రశ్నించారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడారు. దేశంలో బీసీలు ఎదుర్కొంటున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక అన్యాయాలపై రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో గళం విప్పాలని డిమాండ్ చేశారు. బీసీలకు జనాభా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలంటే ముందుగా సమగ్ర ఓబీసీ కులగణన జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఓబీసీ కులగణనలో ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేసి, ప్రతి కులానికి ప్రత్యేక కోడ్ కేటాయించాలని కోరారు.బీసీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా రిజర్వేషన్లు పెంచేందుకు కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు.

జిల్లాలకు వ్యక్తుల పేర్లు పెట్టొద్దు

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: జిల్లాలకు వ్యక్తుల పేర్లు పెట్టొద్దని మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాను ఏర్పాటు చేసి దానికి జైపాల్ రెడ్డి పేరు పెట్టాలని ఆలోచిస్తున్నట్లు తెలుస్తోందని, అసలు కొత్త జిల్లాల ఏర్పాటు ప్రతిపాదనలే వద్దని స్పష్టం చేశారు. ఒకవేళ నూతన జిల్లాలను ఏర్పాటు చేసినా జైపాల్ రెడ్డి పేరును మాత్రం అసలు పెట్టకూడదని కోరారు. ఈ దేశానికి స్వాతంత్రం వచ్చి భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి దాదాపు 70 ఏళ్ల దాటిందని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని సామాజిక వర్గాలు, సకల జనులు, సబ్బండ వర్ణాలు తమ వాటా తేల్చాలని, తమకు దక్కాల్సిన ప్రాతినిధ్యం కల్పించాలని పోరాటాలు చేస్తుంటే దాన్ని గుర్తించి కూడా గుర్తించనట్లు ప్రభుత్వం నటిస్తోందని మండిపడ్డారు. ఈ సమావేశంలో మిట్టపల్లి అశోక్, మీసాల శ్రీను పాల్గొన్నారు.

పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలి



ప్రజాపక్షం/త్రిపురారం :ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలని సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో పట్టభద్రుల ఓటర్ నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఇంకా ఓటు నమోదు చేసుకోని పట్టభద్రులందరూ వెంటనే నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరం లక్ష్మి కృష్ణ,రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ డైరెక్టర్ అనుముల శ్రీనివాస్ రెడ్డి,శ్యామ్ సుందర్ రెడ్డి,మధు,షేక్ దస్తగిరి,జంగిలి రామలింగయ్య, నగిరి వెంకన్న,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : ప్రజా ప్రభుత్వంలో సూర్యాపేట పట్టణంలోని అన్ని వార్డుల్లో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాల అమలు చేస్తామని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 7వ వార్డు బిలాల్ మజీద్ సమీపంలో రూ.5లక్షల మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులతో నిర్మాణం చేయనున్న సిసి డ్రైన్‌కు ఆమె శంకు స్థాపన చేసి మాట్లాడారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతిపక్ష కౌన్సిలర్లు అనే తేడా లేకుండా అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. సూర్యాపేట మున్సిపాలిటి సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీఉల్లా, కౌన్సిలర్లు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, ఈదా ప్రవీణ్, నాయకులు దైద రవి, చంటిబాబు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



రెండు ట్రాక్టర్ల సీజ్

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేసినట్లు మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ ఉప్పు నగేష్ తెలిపారు. శనివారం తెల్లవారుజామున యాద్గార్‌పల్లి గ్రామ శివారులో సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో కామేపల్లిగూడెం మూసీ నది నుండి మిర్యాల గూడ వైపు ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా, దొంగతనంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ట్రాక్టర్ల డ్రైవర్లయిన తడకమళ్ల గ్రామానికి చెందిన చందు, పేరయ్యలపై, ట్రాక్టర్ యజమానులైన కామేపల్లిగూడెంకు చెందిన వ్యక్తులపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తులను బైండోవర్ కూడా చేస్తామని స్పష్టం చేశారు.

దరఖాస్తు గడువు పొడిగించాలి

ప్రజాపక్షం/డిండి; డిండి ప్రాజెక్టు ఆయకట్టు రైతులు పంటలు ఎండిపోయి ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల్లో డిండి మండలం ఉన్నప్పటికి ఇప్పటివరకు వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల్లో పర్యటించి ఎండిపోయిన రైతుల వివరాలు సేకరించలేదని తపక్లాపూర్ సర్పంచ్ పొన్నగంటి కృష్ణయ్య శనివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. ఈనెల 10వ తేది చివరి తేదిగా ప్రకటించారని, ఆలోపు రైతులు ఏ విధంగా దరఖాస్తు చేసుకుంటారని, అధికారులను ఆయన ప్రశ్నించారు. ఉన్నతాధికారులు ఆలోచించి గడువు తేదిని పొడిగించాలని తక్షణమే గ్రామాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యటించి వరి పంటలు ఎండిపోయిన రైతుల వివరాలు సేకరించి ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గడువు రెండు రోజుల్లో ముగియనుండగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి దరఖాస్తు గడువు పొడిగించాలని అన్నారు.

గ్రీన్ దీపావళి

ప్రజాపక్షం/కోదాడ: కోదాడ పట్టణంలోని స్థానిక ఎస్ఆర్ఎం సంకల్ప్ పాఠశాలలో విద్యార్థులు ముందస్తు దీపావళి వేడుకలను శనివారం పాఠశాల ఆవరణలో పర్యావరణ హితంగా నిర్వహించారు. టపాసుల వల్ల కలిగే వాయు, శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు క్రాకర్స్ దూరంగా ఉంటూ ప్రాంగణంలో మొక్కలు నాటి గ్రీన్ దీపావళికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కేసినేని శ్రీదేవి మాట్లాడుతూ పండుగ ఆనందం ప్రకృతిని హాని కలిగించేలా ఉండకూడదని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. చిన్నారుల్లో పర్యావరణ స్పృహ సామాజిక బాధ్యత పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. అనంతరం ప్రజలకు గ్రీన్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.



సమన్వయంతో పని చేస్తే గ్రామాల అభివృద్ధి



ప్రజాపక్షం/డిండి; అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో సమస్యలకు పరిష్కారం చూపాలని మండల ప్రత్యేకాధికారి కమలాకర్‌రెడ్డి సూచించారు. శనివారం మండల స్థాయి సమీక్షా సమావేశం ఎంపిడిఓ నర్ర వేజన అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో శాఖల వారీగా సమీక్షా చేశారు. ఎల్‌నినో ప్రభావం తో కరువు పరిస్థితులు ఏర్పడినందున జలసిరి పనులు ప్రతి గ్రామ పంచాయతీలో టార్గెట్ ప్రకారం చేపట్టి వివి జీ రాంజీ పథకంలో జాబ్‌కార్డు కలిగిన వెజ్ సీకెర్స్ ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించే విధంగా పనులు చేయించాలని కోరారు. అందరితో నీటి ప్రతిజ్ఞ చేయించారు. 8వ తేదిన ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమం ప్రతి గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయిన లబ్ధిదారుల ఇండ్లలో సర్క్యూలర్‌లో సూచనల ప్రకారం దీపావళి వేడుకలు విజయవంతంగా నిర్వహించాలని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు. గ్రామాల్లో లోకల్ సమస్యలు విద్యుత్ స్థంబాలు పాడైపోయిన వైర్లను మార్చాలని ఎన్ని సార్లు విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించిన సమాధానం లేకుండా పోయిందని గ్రామాల్లో కరెంట్ కష్టాలతో ఇబ్బందులు పడుతున్నామని ఎర్రగుంట పల్లి సర్పంచ్ మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, కందుకూరు సర్పంచ్ కొండల్, బురాన్‌పూర తండా సర్పంచ్ వెంకట్‌రాం, దేవత్‌పల్లి తండా సర్పంచ్ రేఖ్యానాయక్‌లు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో మండల తహశీల్దార్ శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, సర్పంచ్‌లు విష్ణువర్ధన్‌రెడ్డి, రేఖ్యానాయక్, బద్యనాయక్, బిచ్యనాయక్, చిట్టెమ్మ శంకర్, కొండల్, రవి, వెంకట్‌రామ్, వరసాల, అధికారులు రెహానా, నర్సింహా, అనిత, నాగరాజు, లక్ష్మ య్య, రమణ, రేణుక పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలపై ప్రత్యేక దృష్టి సారించాలి



ప్రజాపక్షం/తుర్కపల్లి: ఎల్ నినో వల్ల ఎదురయ్యే కరువును ఎదుర్కొనేందుకు తీసుకునే చర్యలపై తుర్కపల్లి మండలపరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి డి శ్రీనాథ్ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన సర్వసభ్యసమావేశంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ని నో ప్రభావాన్ని ఎదుర్కునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై, గ్రామాల్లో చేపడుతున్న పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఇంకుడుగుంతలు అధిక సంఖ్యలో నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, ఇంకుడుగుంతలతో, బోరుభావుల్లో భూగర్భజలాలు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు.నీటిని పొదుపుగా వాడాలని సూచించారు. ఈ కార్యక్రమములో ఇంచార్జ్ ఎంపిడిఓ డి. వెంకటేశ్వర్లు, తహసీల్దారు శ్రీ రవికుమార్, పిఆసీఎస్ చైర్మన్ డి శంకర్ నాయక్, సర్పంచులు కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, పుట్ట సాయిలు, భాస్కర్ రెడ్డి, సోన్నాయిల రఘు, డొంకేన రేణుక వెంకటేష్, బొత్త రాములు, రాజారాం నాయక్, సతీష్ నాయక్‌పాల్గొన్నారు.

అనుమతుల్లేకుండా క్రాకర్స్ అమ్మితే చర్యలు



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: వ్యాపార స్థులు,వీధివ్యాపారులు,దుకాణం దారులు ఎలాంటి అనుమతుల్లేకుండా,టాక్స్ చెల్లించకుండా క్రాకర్స్ అమ్మితే చట్టపరమైన చర్యలతోపాటు ఫలానాలు విధిస్తామని డిసిటిపో నరేష్ హెచ్చరించారు. పండగలు,శుభకార్యాలు,పార్టీ కార్యక్రమాలు,ఊరేగింపు సంబరాలలో వాడే ఫైర్ ఐటమ్స్ వల్ల జరిగే అనుకోని ప్రమాదాల నివారణకు,దీపావళి పండగ రద్దీ దృష్ట్యా ముందస్తు చర్యలలో భాగంగా శనివారం పోచంపల్లి పట్టణంలోని పలు దుకాణాలను ఆయన తన సహాయ అధికారి దినేష్‌తో కలిసి తనిఖీ నిర్వహించారు.తాత్కాలికంగా స్థానిక పోలిస్ స్టేషన్ అనుమతులతో టపాసులు,బాననంచా, ఇతర ఫైర్ వస్తువుల వ్యాపారాలు సాగిస్తున్న వివరాల ఆధారంగా షాప్స్ తనిఖీ చేసినట్లు చెప్పారు. ఎలంటి ఫర్మిషన్స్ లేకుండా టాక్స్ చెల్లించకుండా విక్రయాలు చేస్తున్న దుకాణం దారులతో వారు చేసిన లావాదేవీలపై 18 శాతం పన్ను విధించి ఫలాన కట్టించుకున్నట్లు తెలిపారు.అనుమతులకు ధరఖాస్తు చేయించినట్లు చెప్పారు.కొన్ని షాప్స్‌కు నోటీసులు ఇచ్చారు.పట్టణ కమీషనర్ అంజన్ రెడ్డి, పోలీస్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్ సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టినట్లు పేర్కొన్నారు.క్రాకర్స్ అమ్ముకోవాలనుకొనే వ్యాపారులు తప్పనిసరిగా లైసెన్స్‌తో పాటు పోలీస్ డిపార్ట్‌మెంట్ అనుమతులు, ప్రభుత్వానికి 18 శాతం టాక్స్ చెల్లించాలని స్పష్టం చేశారు.

చీకట్లను తొలగించేందుకు హైమ్యాక్స్ లైట్లు



ప్రజాపక్షం/నూర్యాపేట టౌన్ : పట్టణంలోని వివిధ వార్డుల్లోని ప్రధాన వీధుల్లో చీకట్లను తొలగించి వెలుగులు పంచేందుకు లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని నూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. శనివారం రాత్రి జిల్లా కేంద్రంలోని 32వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్లను కౌన్సిలర్ కుంభం రాజేందర్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. దీపావళి పండుగను పురస్కరించుకొని 32వ వార్డులోని ప్రధాన వీధిలో హైమ్యాక్స్ లైట్లు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీఉల్లా, కౌన్సిలర్లు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, నాగుల వాసు, నాయకులు మాచర్ల ప్రసాద్, అయోధ్య భార్గవ్, మణికంఠ, వెంకటేష్ పాల్గొన్నారు.



ఘనంగా దీపావళి వేడుకలు

ప్రజాపక్షం/చండూరు : మున్సిపాలిటీ కేంద్రంలోని సన్ షైన్ పాఠశాలలో దీపావళి పండుగను పురస్కరించుకుని విద్యార్థినీ విద్యార్థులకు దీపావళి పండుగ ప్రాముఖ్యతను, విశిష్టతను, పండుగ జరుపుకునే కారణాలను తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ దీపావళి పండుగ అనేది చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని,చీకటి నుండి వెలుతురులోకి రావడమేనని అన్నారు. కావున మనం కూడా కింది స్థాయి నుండి పై స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మా,ప్రిన్సిపాల్ రవికాంత్,వైస్ ప్రిన్సిపాల్ వినయ్,తెలుగు ఉపాధ్యాయుడు రమేష్ మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

గాంధీజీలో దీపావళి వేడుకలు



ప్రజాపక్షం/నాంపల్లి : ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపే పండుగ దీపావళి అని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు.శనివారం ముందస్తుగా నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ పాఠశాలలో విద్యార్థులు దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొనగా,విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సరికొండ వెంకన్న,కర్నాటి నాగరాజు,ప్రిన్సిపల్స్ మద్ది వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి,ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన పోలీస్ అధికారులు



ప్రజాపక్షం/భువనగిరి రూరల్: భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారిని క్యాంప్ కార్యాలయంలో పలువురు పోలీస్ అధికారులు భువనగిరి డీఎస్పీ శ్రీ రవీందర్, బీబీనగర్ సీఐ సూర్యా నాయక్, భువనగిరి టౌన్ సీఐ వెంకటేశ్వర్లు, భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ అర్జునయ్య, రూరల్ ఎస్ఐ అనిల్ గార్లు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్‌కుమార్‌రెడ్డిని శనివారం కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

రామన్ ఎఫెక్ట్‌పై అవగాహన

ప్రజాపక్షం/నేరేడుచర్ల: సివి రామన్ విజ్ఞాన శాస్త్ర రంగంలో ఎన్నో పరిశోధనలు చేసి ప్రపంచ వ్యాప్తంగా భారతదేశ ఖ్యాతిని చాటారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత రత్న, నోబెల్ పురస్కార గ్రహీత సివి రామన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సివి రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ భౌతికశాస్త్రంలో విశేష గుర్తింపు పొందిందని ఆయన జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.సైదులు, భానుమతి, రషీద్‌ఖాన్, జానకిరాములు, శౌరి, అన్నపూర్ణ, నాగమణి, హఫ్రూన్, బికోటి, యాదగిరి, రామ్మూర్తి పాల్గొన్నారు.